# నిజం చెపుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 04-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:135 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సర్పంచ్‌తో వివాహేతర సంబంధం..

విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని ఓ గ్రామ సర్పంచి వివాహేతర సంబంధం తీవ్ర కలకలం రేపింది. విజయనగరంలోని ఒక లాడ్జిలో ఆయన మరో మహిళతో ఉండగా.. ఆమె భర్త వీరిద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. పోలీసుల కథనం ప్రకారం గతంలో వైఎస్సార్‌సీపీ నాయకుడిగా పనిచేసి, ఆ తర్వాత జనసేనలో చేరిన సదరు సర్పంచ్.. ఒక మాజీ మంత్రి సోదరుడికి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు.




### నాగార్జున సాగర్ 6 క్రస్ట్ గేట్ల

# ఎత్తివేత..

## దిగువకు కృష్ణమ్మ పరవళ్లు

- నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద..
- నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 6 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువలకు వదులుతున్న అధికారులు..
- కృష్ణమ్మను చూసేందుకు పర్యాటకులు
- నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్ర దళాల ఆధీనంలో..



నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ వరద ఉద్ధృతి కాస్త తగ్గుముఖం పట్టింది. పై నుంచి వస్తున్న వరద దృష్ట్యా అధికారులు కిందకు వదిలే నీటి పరిమాణాన్ని తగ్గిస్తూ పోతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక తగ్గడంతో 6 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం నాగార్జునసాగర్ జలాశయంకు ఇన్ ఫ్లో 1,69,946 క్యూసెక్కుల నీరు వస్తుంది. ఔట్ ఫ్లో 1,69,946 కూడా అంతే మొత్తంలో కొనసాగుతుంది.

### చేనేత ఉత్పత్తులను

# ప్రోత్సహించాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన వారాంతపు వేడుకలను ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- చేనేత రంగం, వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రధాని మోడి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరణ
- వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ రూ.10,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షిస్తుంది



హైదరాబాద్: 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన వారాంతపు వేడుకలను ఆదివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ... చేనేత రంగం, వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రధాని మోడి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ రూ. 10,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షిస్తుందని, 2 లక్షలకు పైగా నిపుణులకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, (ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్), నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వంటి కార్యక్రమాలు మన నేత కార్మికులు, చేతివృత్తులవారికి మౌలిక సదుపాయాల అభివృద్ధి, విదేశీ మార్కెట్లకు ప్రాప్యత కోసం మద్దతు ఇవ్వడంలో చాలా కీలకమైనవని పేర్కొన్నారు.

### ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా

# చూడాలి

- ఎస్పీడీసీఎల్, జెన్‌కో అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష
- రాష్ట్రంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రణాళికలు రూపొందించాలి
- పాంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం సోమశిల వద్ద విద్యుత్ శాఖ ఎస్పీడీసీఎల్, జెన్‌కో అధికారులతో ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కసమీక్ష నిర్వహించారు. వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను విస్తృతంగా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. రాష్ట్రంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే పాంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.ప్రజల కోసమే పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదీఅని... పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి, గ్రామీణ విద్యుత్ అవసరాల తీర్చడం ద్వారా తెలంగాణను విద్యుత్ పరంగా స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని సమీక్ష ద్వారా వెల్లడించారు.

### మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదుకు

# కోర్టు ఆదేశం

## కేటీఆర్ పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్

- ఈ నెల 21 లోపు ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేసి నోటీసులు అందజేయాలని ఆదేశం



హైదరాబాద్,ఆగస్టు03,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువునష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖకు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు షాక్ ఇచ్చింది. కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, నటి సమంత విడాకుల వ్యవహారాల్లో కేటీఆర్ పరువుకు భంగం కలిగించేలా మాట్లాడారని ఆరోపిస్తూ ఆయన దాఖలు చేసిన పరువు నష్టం దావాపై ఈ తీర్పు వచ్చింది. ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన కోర్టు.. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

### నన్ను రాజు

# అనొద్దు

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ

- 'రాజు' అంటూ నినాదాలు చేసిన మద్దతుదారులపై రాహుల్ అభ్యంతరం
- తాను రాజును కానని, కావాలనుకోవడం లేదని స్పష్టీకరణ
- రాచరిక భావనకే తాను పూర్తి వ్యతిరేకినని వెల్లడి
- గతంలో ప్రధాని మోదీని రాజుతో పోల్చిన రాహుల్ గాంధీ



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన పార్టీ కార్యకర్తలకు, మద్దతుదారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. తనను 'రాజు' అంటూ పొగడటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను రాజును కాదని, రాజు కావాలనే కోరిక తనకు లేదని, అసలు ఆ రాచరిక భావనకే తాను వ్యతిరేకినని తేల్చి చెప్పారు. వివరాల్లోకి వెళితే, ఓ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు మద్దతుదారులు "ఈ దేశానికి రాహుల్ గాంధీ రాజు" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం ప్రారంభించారు.

# జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరవేద్దాం

- 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి
- రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలి
- కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా భారత రాష్ట్ర సమితిని ఓడించడమే..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరవేద్దామని పేర్కొన్నారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని, ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని తెలిపారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు.మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్ని పోతాయని, కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తారన్నారు.

### అమెరికా జైలులో తెలుగు యువకుడి

# బలవన్మరణం

## అతనిది జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల

- పదేళ్ల క్రితం అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డ తెలుగు యువకుడు
- 15 ఏళ్ల బాలుడిగా నటిస్తూ ముగ్గురు బాలికలపై అఘాయిత్యం
- ఈ కేసులో అతనికి 35 ఏళ్ల జైలు శిక్ష విధించిన యూఎస్ కోర్టు




➤ మిగతా 2వ పేజిలో..

### కాకినాడ జిల్లాలో

# దారుణం

- తల్లి, ఇద్దరు కుమార్తెలు హత్య
- సామర్లకోటలో ఘటన
- ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించిన పోలీసులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



కాకినాడ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సామర్లకోట సీతారామ కాలనీలో గుర్తు తెలియని దుండగులు ఒక మహిళను, ఆమె ఇద్దరు కుమార్తెలను దారుణంగా హత్య చేశారు. నిన్న రాత్రి ఇంట్లోకి చొరబడిన దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారుపోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతులను ములపత్తి మాధురి (30), పుష్పకుమారి (5), జెస్సిలోన (4)గా గుర్తించారు.

### కశ్మీర్‌లో భద్రతా బలగాల

# విజయం

## ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన సైన్యం

- కశ్మీర్‌లోని కుల్గాంలో మూడో రోజూ కొనసాగుతున్న ఆపరేషన్ అఖల్
- ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు టెర్రరిస్టులు హతం
- మొత్తం మృతుల సంఖ్య ఆరుకు చేరినట్లు సైన్యం వెల్లడి




ఆగస్టు03,(నిజం చెపుతాం) ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా జమ్మూకశ్మీర్ భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ అఖల్' మూడో రోజూ కొనసాగుతోంది. దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లా అఖల్ అటవీ ప్రాంతంలో నేడు జరిగిన భీకర కాల్పుల్లో మరో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. దీంతో ఈ ఆపరేషన్‌లో మరణించిన మొత్తం ఉగ్రవాదుల సంఖ్య ఆరుకు చేరింది. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.

### పాకిస్థాన్‌ను వణికిస్తున్న

# భూకంపాలు

- 24 గంటల్లో రెండోసారి కంపించిన భూమి
- రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైన తీవ్రత
- భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు



పాకిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. 24 గంటల వ్యవధిలోనే రెండోసారి భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12:10 గంటల సమయంలో ఉత్తర పాకిస్థాన్‌లో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించింది రాజధాని ఇస్లామాబాద్, రావల్పిండితో పాటు పలు నగరాల్లో బలమైన ప్రకంపనలు రావడంతో, నిద్రలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

## మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**- బీసీల ఐక్యతే మా లక్ష్యం చంద్రశేఖర్ గౌడ్**

నకిరేకల్ ఆగస్టు 3 ( నిజం చెపుతాం )పార్టీలకతీతంగా బీసీల ఐక్యత కోసమే "మన ఆలోచన సాధన సమితి" పనిచేస్తుందని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ...కటకం నర్సింగారావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15, 2025 నాంపల్లిలో "మన ఆలోచన సాధన సమితి" ఏర్పాటయిందని, మొదటి విడత ప్రచారంలో భాగంగా గత జూన్ 15 తేదీన రాష్ట్రంలోని 37 నియోజకవర్గాలలో 135 గ్రామాలలో మన ఆలోచన సాధన సమితి బిసి జెండాలను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.రెండో విడత కార్యక్రమాన్ని ఆగస్టు 3 ఆదివారం రోజు వివిధ గ్రామాలలో బీసీ జెండాను ఆవిష్కరించే కార్యక్రమంలో భాగంగా 305 జెండాలను ఆవిష్కరించాలని అధ్యక్షుడి నిర్ణయంతో నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల పరిధిలోని మనమిద్దె, ఎన్జీ కొత్తపల్లి, శాలిలింగోటం, శాలిగౌరారం గ్రామాలలో జెండా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.మన ఆలోచన సాధన సమితి ద్వారా గ్రామాలలోని బీసీ కులాలను ఏకం చేసి రాజ్యాధికారం కోసం ప్రయత్నించాలని, "మెమెంతో-మాకంత" రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని, విద్యా, ఉద్యోగ, రాజకీయపరంగా బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగ కల్పించాలని , ఆరు శాతం ఉన్న ఓసి కులాలకు




10 శాతం రిజర్వేషన్ దక్కుతుందని, 60 శాతం పైన ఉన్న బీసీ కులాలకు జనాభా పరంగా దక్కుతున్న రిజర్వేషన్ 27 శాతం అని అన్నారు.ఈ విధంగా బీసీలను అన్ని రంగాల్లో వివక్షకు గురి చేస్తున్న అగ్రకులాల ఆధిపత్యాన్ని కట్టడి చేసేందుకు "మన ఆలోచన సాధన సమితి" గ్రామాలలోని బీసీ ప్రజలలో చైతన్యం తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ సభ్యుడు సుంకల సత్యనారాయణ, తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ నిమ్మల కృష్ణమూర్తి గౌడ్ , సోషల్ మీడియా ఇన్చార్జి యారాల ప్రకాష్, ప్రచార కమిటీ సభ్యులు గుణగంటి రాములు, నిమ్మల మల్లేశం, ఎస్ రామచంద్రయ్య , ఎగ్జిక్యూటివ్ మెంబర్ సింగరి శ్రీను , దొంతూరి శంకర్, సంకటి శ్రీను, పుట్ట మహేష్, బూడిద ప్రవీణ్, బొడ్డుపల్లి సత్యనారాయణ , శివరాత్రి సత్యనారాయణ , పాక లింగయ్య, నోముల రాములు , రామకృష్ణ , నగేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల విద్యా ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలి

హుజూర్ నగర్ ఆగస్టు 3నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్బీసీల విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.ఆదివారనాడు ఆయన హుజూర్ నగర్ లోని బిసి భవన్ లో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... బీసీలకు పారిశ్రామిక పాలసీలో 50% కోటా ఇవ్వాలని హైకోర్టు మరియు సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ప్రయివేటు రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కేంద్రాన్ని ఒప్పించేందుకు కృషి చేయాలని, రిజర్వేషన్ ప్రక్రియ కేంద్రం పరిధిలోకి వెళ్లిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు షెడ్యూల్ 9 లో చట్ట సవరణ చేసి 50% రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని నిజంగా తెలంగాణ లోని బిజేపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ ఆమోది%శీ%పజేసేందుకు అవసరమైతే రాజీనామాకు కూడా వెనకాడకూడదని, వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా చెప్పుకుంటున్న ప్రధాని మోడీ బీసీ రిజర్వేషన్లకు ఆమోదిస్తారా లేదా అని తేలాల్సి ఉందని బీసీ రిజర్వేషన్ల లో బిజెపి ఎంపీల పాత్ర ఏమిటో,మోడీ పాత్ర ఏమిటో ప్రజలు గమనించాలని బీసీ పక్షపాతులు ఎవరు బిసి వ్యతిరేకులు ఎవరు అనేది స్పష్టంగా



అర్థం అవుతుందని ఆయన అన్నారు ముస్లింల పేరిట రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని కేంద్రంలో అధికారంలో ఉండి రిజర్వేషన్ ప్రక్రియను తమ అధికారాన్ని ఉపయోగించి బీసీలకు న్యాయం చేయాల్సింది పోయి బిజెపి వారే హైదరాబాద్లో ధర్నా చేయడం హాస్యాస్పదవని ధర్నాలు చేయడం ఎందుకు షెడ్యూల్ నైన్ లో చేర్చే అంశం కేంద్రం పరిధిలో ఉన్నది కాబట్టి అందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం కేంద్ర బిజెపి నాయకత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన సూచించారు ఆయన వెంట ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు జక్కుల రమేష్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ జక్కుల రమణ పాల్గొన్నారు

## ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్ల ఆత్మీయ సమావేశం

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

పాలేరు, ఆగస్టు 03 ( నిజం చెపుతాం న్యూస్)03-08-2025 ఆదివారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీకి సంబంధించిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెన్షనర్లు తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి,మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గిడ్డంగుల సంస్థకు సంబంధించిన గోడౌన్ లతో జరుగుతున్న ఇబ్బందులను వారు




తెలియజేశారు. వాటి పరిష్కరం తప్పకుండా చూస్తానని రాయల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

## ది గాడ్ థెరిస్సా మహిళా మండలి

**- ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సర్వసభ్యుల సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధారా ఫంక్షన్ హాల్ లో జరిగినది**

భద్రాచలం ఆగస్టు 3 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కత్తగూడెంజిల్లా:ఈసమావేశమునకు ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యులందరూ కూడా హాజరు కావడంజరిగిందిఅధ్యక్షులు షేక్ కతీజా బేగం,ఉపాధ్యక్షులు నాసబోయిన యశోద, సెక్రటరీ పెరుమళ్ళపల్లి రాణి,జాయింట్ సెక్రటరీ సాగబోయిన నర్సమ్మ, ట్రెజరర్ కర్రీ ఫణిశ్రీ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పల్లె మారతమ్మ, వి పద్మ హాజరు కావడం జరిగినది.జాగృతి సభ్యులైన ఉమా,నాగరాణి,పద్మ అనే మహిళలు ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యులను తప్పు ద్రోవ పట్టించడం జరిగినది. వారికి లేనిపోని అపోహలు కల్పించడం జరిగినది.వారికి తెలియకుండా జాగృతి సంస్థకు చెందిన ఉమా,నాగరాణి, పద్మ అనే మహిళలు లేనిపోని అపోహలు సృష్టించి పేపర్ కి ఇవ్వడం ద్వారా ఈ సంస్థలో పనిచేసే 70 మంది ఉద్యోగులు నాలుగు నెలల నుండి జీతా బత్యాలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతూ దుర్భర జీవనవిధానాన్ని అనుభవిస్తున్నారుకుటుంబాలు పోషించలేక అనేక ఇబ్బందులు పడుతూ మానసికంగా కృంగిపోయారు.ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యులు జాగృతి సమస్త కు,సంబంధించిన ఉమా, నాగరాణి, పద్మ చేసిన కుట్రలను గ్రహించి మమ్మల్ని మోసం చేశారని భావించి వారందరూ ఏకగ్రీవంగా ఒక్కటై ఉద్యోగులను కలుపుకొని ఈరోజు సమావేశాన్నినిర్వహించుకున్నారుకావున జిల్లా కలెక్టర్,డిహెచ్ఎంఓ, టీజీ సాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్,వారికి తగిన న్యాయం చేసి,వారికి నిధులు విడుదల చేసి,



ప్రాజెక్టులు వచ్చే విధంగా కష్టపడుతున్న వారిని గుర్తించి ఎవరో ప్రలోభాలకు గురైన వారు తమ తప్పులను తెలుసుకొని ఒక్కటై ఏకగ్రీవంగా ఐక్యమత్యంగా పనిచేయాలి అని నిర్ణయించుకోవడం జరిగినది. కావున మీరు పెద్ద మనసుతో ఆలోచించి ది గాడ్ తెరిసా మహిళా మండలి సమస్త కు నిధులు విడుదల చేస్తూ కాంట్రాక్ట్ ఎక్స్టెన్షన్ చేయవలసిందిగా కోరుచున్నాముఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ కతీజా బేగం,ఉపాధ్యక్షులు నాసబోయిన యశోద,సెక్రటరీ పెరుమళ్ళ పల్లి రాణి,జాయింట్ సెక్రటరీ సాగబోయిన నర్సమ్మ, ట్రెజరర్ కర్రీ ఫణి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పల్లె మారతమ్మ,వి పద్మ, మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి, ఇల్లందు ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర్లు మరియు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## మద్యం షాపులను ఉంచి బెల్ట్ షాపులను తొలగించాలి

భద్రాచలం ఆగస్టు 3(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం గడిదేసి సాగర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి దళిత ప్రజా సంఘం జిల్లా నాయకులు అల్లాడి జయరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వానికి ఆదాయం వచ్చే బారు షాపులు ఉండాలని బెల్టు షాపులు ఎత్తివేసి బార్ షాపులను నిర్మించాలని ఆయన అన్నారు బార్ షాపులలో ప్రతి ఒక్క బ్రాండ్ దొరికే విధంగా ఉండాలని అది ప్రజలకి అందుబాటులో ఉండే ప్రతి ఒక్క మద్యం కూడా బార్ షాపుల్లో ఉండాలని అలాగ ఉంటే ఎవరికి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ చీకటి



దసింబాబు హుస్సేన్ శ్యాము గడిదేసి సాగర్ నాగ బాబు సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జ్యోతి పుట్టినరోజు వేడుక

వలిగొండ ఆగస్టు 3 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జ్యోతి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వలిగొండ మండల మాల మహానాడు నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా, మండల అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, కూచిమల్ల నాగేష్ లు మాట్లాడుతూ... డాక్టర్ జ్యోతి పేద ప్రజల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. ముందు ముందు పేద ప్రజలకు ఇంకా సేవలు అందించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల



శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, వెల్వర్తి గ్రామ అధ్యక్షులు కూచిమల్ల కుమార్, ప్రధాన కార్యదర్శి కూచిమల్ల నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.వా

## తొర్రూరు మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు పైప్ లైన్ లీకేజ్

తొర్రూర్ టౌన్ 03 (నిజం చెపుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ 9వ వార్డు లో వాటర్ పైప్ లీకేజ్ జరిగినది గత పది రోజులు అయినా కూడా మున్సిపాలిటీ అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ పట్టించుకున్న దాఖలు లేదు ఈ వార్డు ప్రజలు కలుషిత నీరు తాగి అనారోగ్యానికి గురై ఆస్పటల్ పాలైన కూడా ఇక్కడ ఉన్న వార్డు మున్సిపాలిటీ నాయకులు మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ అధికారులకు స్పందించి పైపులను రిపేర్ చేయడం గాని ఈ వార్డును కనీసం విజిట్ కూడా చేయడం లేదు. ఈ వార్డు ప్రజలు మంచినీళ్లు కొరతతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇప్పటికైనా



మున్సిపాలిటీ కమిషనర్ అధికారులు వెంటనే స్పందించి పైపులైను మరమ్మతులు వెంటనే చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆగస్టు 4 చలో కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ వందలాదిగా కదలిరండి**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,జులై, 03( నిజం న్యూస్ ) ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రేపు ఆగస్టు 4న సోమవారం రోజు చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జయప్రదానికై సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నేడు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది పట్టణ ప్రధాన వీధుల గుండా పలు కాలనీలలో సెంటర్లలో ప్రచారం నిర్వహిస్తూ బైక్ ర్యాలీ కొనసాగించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని రేపు చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు వందలాదిగా పాల్గొని కలెక్టరేట్ ను ముట్టడించాలన్నారు ఓసీ క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలన్నారు గత పదివేల టిఆర్ఎస్ పాలనలో నాడు అధికార ప్రజాప్రతినిధులు కబ్జా చేయాలని చూస్తే ఆధారాలతో సహా నాడు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి బయట పెట్టాడన్నారు ఈ




సందర్భంగా రేపు జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ మంద శంకర్ నాంచారి దాసు సిలువేరు వికాస్ రాగ మల్లయ్య బేతమల్ల శ్రీనివాస్ తోట రమేష్ బల్లెం శ్రీకాంత్ జడల నటరాజ్ మేక వెంకటేష్ మంద శ్రీనివాస్ వంగూరి నాగేంద్రబాబు కన్నె రాజు రాజేందర్ బోళ్ల భద్రయ్య నాగరాజు రవి షరీఫ్ గుండోజు రమేష్ నజీర్ దూర ఉపేందర్.

## నర్సంపేట పట్టణ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహణ

**- అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 3(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని అఖిల భారత పద్మశాలి సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి పట్టణ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ గాజుల సాంబయ్య నేత గారు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం, నర్సంపేట డివిజన్ కార్యవర్గ విస్తరణపై ఈ సమావేశంలో ముఖ్య చర్చ జరిగింది. రానున్న రోజుల్లో సంఘ కార్యాచరణ విధివిధానాలపై ప్రణాళిక రూపొందించడమైంది.ఈ సందర్భంగా గాజుల సాంబయ్య నేత గారు మాట్లాడుతూ,"ఒకే తాటిపై ఐక్యతతో సమిష్టిగా కృషి చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే మన లక్ష్యం. నర్సంపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడతాము," అని తెలిపారు.ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత గారు అన్నారు మండల కన్వీనర్లను చేర్చుకుని ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేస్తాము. సమన్వయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నాము.అఖిల భారత పద్మశాలి సంఘ వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లిలింగమూర్తి నేత



గారు మాట్లాడుతూ చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపూర్, నెక్కొండ మండలాలతో పాటు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తాము.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు బాసాని సుదర్శన్, బలభద్ర రవీందర్, పెండం భాస్కర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, సమ్మయ్య, బంక పరమేష్, ఆడెపు రమేష్, మార్త రాజేందర్, గుల్లపెల్లి సుధాకర్, వెల్దండి మార్కండేయ, వడిచర్ల సురేష్, బూర చెందర్ రావు తదితరులు.

# రంగనాయక శంకుస్థావాలో ఎంపీ డీకే అరుణ





జడ్చర్ల ఆగస్టు3, (నిజం చెపుతాం) పెద్దగుట్ట రంగనాయకస్వామి దేవాలయంలో శనివారం జరిగిన శ్రావణమాస ఉత్సవాల్లో స్థానిక బీజేపీ నాయకులు, కార్యాలర్తలతో కలిసి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీకి ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి, స్వామి వారి తీర్థప్రసాదాలు, ఆశీర్వాదాలు అందజేసిన అర్చకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.ఆ రంగనాయక స్వామి వారి ఆశీస్సులు పాలమూరు ప్రజలందరిపై ఉండాలి. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉన్నది. రంగనాయక స్వామి ఆలయానికి చాలా ప్రత్యేకత ఉన్నది. ఇక్కడ స్వామివారు స్వయంబుగా వెలిసారు. అంతేకాదు స్వామి వారి ఆలయ పై కప్పు ఉండదు. వర్షం పడినప్పుడల్లా స్వామివారికి ప్రకృతి అభిషేకం చేయించుకోవడం విశేషం. అలాంటి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది.హౌఇంత ప్రతిష్ట గల రంగనాయక స్వామి ఆలయం మరింతఅభివృద్ధి చేయాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.హౌలయ అభివృద్ధి కోసం నా వంతుగా కృషి చేస్తాను. అని ఎంపీ డీకేఅరుణ తెలియజేశారు

# ఎంపీ ని కలిసిన బాదేపల్లి శతాబ్ది ఉత్సవ కమిటీ



జడ్చర్ల ఆగస్టు3, (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణను ఆదివారం మహబూబ్ నగర్ లోని ఆమె నివాసంలో బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది ఉత్సవ కమిటీ కార్యవర్గం కలుసుకుంది. ఈ సందర్భంగా నవంబర్లో నిర్వహించే మూడు రోజుల ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ప్రధానంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ను ఉత్సవాలకు తీసుకురావాలని కార్యవర్గం కోరారు. పాఠశాలను సైతం విజిట్ చేయాలని విన్నవించారు. స్పందించిన ఆమె రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ పాఠశాల నుంచి మెయిల్ చేయాలని సూచించారు. అలాగే తాను సైతం మెయిల్ చేస్తూ అపాయింట్మెంట్ కోరుతానని భరోసా ఇచ్చారు. ఉత్సవాలకు కేంద్రమంత్రులను తీసుకురావాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఎంపీ ని కలిసిన వారిలో ఎంఈఓ మంజులాదేవి, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి చక్రవర్తుల రమణాచార్యులు, కోశాధికారి మేడిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు జీనురాల సత్యం ఆకుల వెంకటేష్, సంతోష్ చారి, శ్రీహరి, ప్రకాష్, అర్జున్, కార్యనిర్వహణ కార్యదర్శి కంచుకోట ఆనంద్, నరేష్, మహిళా కమిటీ అధ్యక్షురాలు మౌనిక,సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, స్వాతి, ప్రసన్న, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శంకర్ బాబు తదితరులు ఉన్నారు.

# ఫేక్ ఆటోమొబైల్ వస్తువుల విక్రయం



జడ్చర్ల ఆగస్టు3, (నిజం చెపుతాం) పట్టణంలోని బాబా రాందేవ్ ఆటోమొబైల్స్ షాప్ లో వివిధ రకాల, ద్విచక్ర వాహనాల స్పేర్ పార్ట్స్, బ్రాండెడ్ కంపెనీలైన హీరో హెూండా షైన్ యూనికాన్ బజాజ్ కంపెనీల లేబుల్ స్టిక్కర్లతో ఇక్కడ యాలు చేస్తున్నారు పట్టణంలోని బాబా రాందేవ్ఆటోమొబైల్స్ షాప్ లో వివిధ రకాల ద్విచక్ర వాహనాల స్పేర్ పార్ట్స్ బ్రాండెడ్ కంపెనీలైన హీరో, హెూండా, షైన్, యూనికాన్, బజాజ్, కంపెనీల లేబుల్ స్టిక్కర్లతో విక్రయాలు చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అనుకున్న జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ ఎస్సై ఖాదర్ తో కలిసి ఆటోమొబైల్ షాప్ తో పాటు వారి గోడౌన్ పరిశీలించగా భారీ ఎత్తున స్పేర్ పార్ట్స్ దర్శనమిచ్చాయి. సుమారు 3 లక్షల 75 వేల పైచిలుకు ఉంటుందని వాటన్నిటిని ప్రస్తుతం సీజ్ చేశారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన కంపెనీ అయిన జై ఇండస్ట్రీస్ సాయి జన్యూన్ పార్ట్స్ పేరుతో ఉన్న బిల్లులతో జడ్చర్ల పట్టణంలో దిగుమతులు చేసుకొని వివిధ రకాల బ్రాండెడ్ కంపెనీ ల స్పేర్ తో అమ్మకాలు చేపడుతున్నారని, ఈ ఘటనపై మ్యానుఫ్యాక్చర్ చేస్తున్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన జై ఇండస్ట్రీస్ కంపెనీతో బ్రాండెడ్ కంపెనీలకు ఏమైనా ఇన్వైస్ ఉన్నాయా అనే కోణంలో విచారణ చేపడుతున్నామని ఇన్వైస్ లేకుంటే చట్టపరంగా చర్యలు చేసుకుంటామని సీఐ కమలాకర్ తెలిపారు.

# ప్వంటించుకున్న బాలిక ఢిల్లీ ఎయిమ్స్‌లో మృతి.. కేసులో ట్విస్ట్

ఒడిశాలోని పూరి జిల్లాలో జులై 19న జరిగిన ఒక దారుణ ఘటన దేశవ్యాప్తంగా సంచలనమైంది. బలంగ ప్రాంతానికి చెందిన 15 ఏళ్ల బాలికను ముగ్గురు వ్యక్తులు అపహరించి, నిప్పంటించారని ఆరోపణలు వచ్చాయి. తీవ్ర గాయాలతో ఆమె ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మరణించింది. ఈ విషయాన్ని ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ధృవీకరించారు. జులై 19 ఉదయం బాలిక తన స్నేహితుడి ఇంటి నుంచి తిరిగి వస్తుండగా బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను అపహరించి భార్గవి నది ఒడ్డున ఒక నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారని ఆమె తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించినట్టు ఆరోపించారు. ఈ ఘటనలో బాలికకు 75 శాతం కాలిన గాయాలు అయ్యాయి. స్థానికులు ఆమె అరుపులు విని రక్షించి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఆమెను ఎయిర్ అంబులెన్స్‌లో ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించారు. కానీ 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడిన బాలిక నిన్న మృతి చెందింది.

# 93 ఏండ్ల కురువృద్ధుడు ఈనెల12వ తేదీ న తహసిల్ కార్యాలయం ముందు ధర్నా...

**- తమ భూమిని ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై యుద్ధం ప్రకటించిన 93 ఏళ్ల యూసఫ్ ఖాన్.**

**- స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగడం లేదు.**

**- మీ ఫిర్యాదు పై క్రిమినల్ కేసు పెట్టడం కుదరదు. ఇది సివిల్ కేస్ కిందికి వస్తుంది అని డిసైడ్ చేసిన పోలీసు అధికారి.**

**- ఒక వ్యక్తి భూమి మీదకి మరొకరు పోయి దౌర్జన్యం చేస్తే అది క్రిమినల్ కేసు కాదా?.**

**- తన భూమి సర్వే నెంబర్ వేసి వేరే సర్వే నంబర్ల భూములు ప్లాట్లు చేసి అమ్ముకుంటే, ఆ భూమి యజమాను లు మీరు మీ భూమి మీదకు వస్తే చంపుతాం అని భయభ్రాంతులకు గురి చేయడం క్రిమినల్ కిందికి రాధా?.**

**- ఇది క్రిమినల్ కేసు కిందికి రాదు. ఇది సివిల్ కేస్ కిందికి వస్తుంది అని రాతపూర్వకంగా ఇచ్చిన టౌన్ పోలీస్ అధికారులు.**

**- ఇతను నన్ను అనవసరంగా తిట్టిండు అని పోలీస్ స్టేషన్లో కాంప్లైంట్ చేస్తేనే తిట్టిన వ్యక్తిపై కేసు పెట్టే వీరు మీ భూమిలోకి వస్తే మిమ్ముల చంపుతాము అనేది క్రిమినల్ కాదా?.**

**- చావుకు దగ్గరలో ఉన్న 93 సంవత్సరాల ఈ కురువృద్ధుడు ఈ నెల 12 నుండి తహశీల్ ఆఫీసు నందు ధర్నాకు దిగుతానని చెప్పడం ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు సిగ్గుపడవలసిన విషయం.**



**- ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ లు చొరవ చూయించి ఈలోపే సమస్యను పరిష్కరించాలని వారి కుటుంబ సభ్యుల విన్నపం.**

**- ఈలోపు ఉన్నతాధికారులు స్పందించకుంటే, 93 సంవత్సరాల కురువృద్ధుడు తహశీల్ ఆఫీసు ముందు కనక ధర్నా చేస్తే ఈ ఇష్యూ పెద్ద దుమారం లేపే అవకాశం ఉంటుంది.**

మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు03, (నిజం చెప్తాం న్యూస్)తమ భూమి ఆక్రమించుకొని ఇబ్బందులకు గురిచేస్తున్న భూ కబ్జాదారుల ఆగడాలను భరించలేక ఈ నెల 12వ తేదీన స్థానిక తహసిల్దార్ ఆఫీస్ వద్ద యూసుఫ్ ఖాన్ అనే 93 ఏళ్ల కురు వృద్ధుడు ధర్నాకుసిద్ధమవుతున్నారు.ఈ విషయమై ఆదివారం మహబూబాబాద్ లో పట్టణానికి చెందిన ముస్లింలు స్థానిక ఈద్గాలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యూసుఫ్ ఖాన్ కుటుంబ సభ్యులతో పాటు వివిధ పార్టీలకు చెందిన, వివిధ కమిటీలకు చెందిన,ముస్లింలు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూసుఫ్ ఖాన్ కుమారుడైన అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, జులై నెల 12వ తేదీన మండల సర్వేయర్ సర్వే ప్రకారం మా హద్దులకు మేము రాళ్లు పాతుకోగా కబ్జాదారులు తొలగించడం జరిగింది. ఈ విషయమై టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కూడా పోలీసులు నిర్లక్ష్యంతో ఉన్నారు. పోలీసుల నిర్లక్ష్యంతో మరింతగా పోయిన కబ్జాదారులు ఆ భూమిలోకి వస్తే మిమ్మల్ని చంపేస్తామని, భూమిలోకి రానివ్వడం లేదని వారి ఆగడాలకు విసిగిపోయిన తన తండ్రి 93 ఏళ్ల యూసుఫ్ అలీ ఖాన్ ఈ నెల 12వ తేదీన స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నాకు సిద్ధమవుతున్నారని అన్నారు. కంకర్ బోడు మసీద్ కు చెందిన మసీద్ ప్రెసిడెంట్ మహమ్మద్ అదిల్.మాట్లాడుతూ–ముస్లింలపై దౌర్జన్యాలు చేయడం మంచి పద్ధతి కాదని,ఇప్పటికైనా భూకబ్జా దారులుతమ వైఖరి మార్చుకోవాలని, ఇది ఒక కుటుంబ సమస్య కాదని, మహబూబాబాద్ లోని ప్రతి ముస్లిం సమస్య అని ఈ సమస్యను కలిసికట్టుగా ఎదుర్కొంటామని అన్నారు.ఇస్లేహ్ మాషిర కమిటీ మహబూబాబాద్ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ మాట్లాడుతూ–చాలా తేలికగా పరిష్కారం అయ్యే సమస్యను భూకబ్జాదారులు జటిలం చేసుకుంటున్నారని, యూసుఫ్ ఖాన్ కుటుంబం ఎలా సర్వే చేసుకున్నారో, పక్క వారు కూడా తమ తమ భూములకు సర్వే నిర్వహించుకోవడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని ,మహబూబాబాద్ కు చెందిన రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని పక్క వారి భూమి కూడా సర్వే చేయడం వల్ల ఈ సమస్య అతి తేలికగా పరిష్కారం అవుతుందని, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గారు ఈ విషయమై సానుకూలంగా స్పందించి సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని, ఈ నెల 12వ తేదీ నాడు యూసుఫ్ అలీఖాన్ ధర్నా చేయకముందే సమస్య పరిష్కారమైతే అందరికీ బాగుంటుందని, 93 ఏళ్ల కురు వృద్ధుడు తన హక్కుల కోసం ధర్నా చేయడం ముస్లిం సమాజానికి, ప్రభుత్వానికి మంచిది కాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ నాయక్, సయ్యద్ సాదిక్, నిజాం, మక్బూల్, నజీర్, అబ్దుల్ కలీం, యాఖుబ్ పాషా, ముజాఫర్, జియా, ఇంతియాజ్ ఖాన్, మహమ్మద్ అలీఖాన్, అలీమ్, ఫజల్, అన్వర్, ఫెరోజ్, అజీజ్, అజీమ్, సఫర్ తదితరులు పాల్గొన్నారు.

# హలో...బిఆర్ఎస్ నాయకుల్లారా

**2014 అసెంబ్లీలో టీఆర్ఎస్ పార్టీ గెలుచుకున్న సీట్లు 63. కానీ ప్రభుత్వం రద్దయ్యే నాటికి ఈ సంఖ్య 90 దాటింది. ఇంత సంఖ్య ఉండటం ఫిరాయింపుల ఫలితమే.. కాదా?**

**2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీల ను బీఆర్ఎస్ లో చేర్చుకొని మండలిలో కాంగ్రెస్ సభ్యులను లేకుండా చేసిన బీఆర్ఎస్. కాదా?**

**88 సీట్లతో మంచి మెజారిటీ వచ్చినా కేసీఆర్ కాంగ్రెస్ నుంచి 12 మంది ఎమ్మెల్యే లను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. దీంతో అసెంబ్లీ లో కాంగ్రెస్ కు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేసింది బి ఆర్ ఎస్ . కాదా?**

**కేసీఆర్ పదేండ్ల పాలనలో బీ ఆర్ ఎస్ లోకి చేరిన ఫిరాయింపుల లీస్ట్ 2014 నుంచి టీడీపీ, కాంగ్రెస్, వైసీసీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవరెవరిని చేర్చుకున్నారనే వివరాలు మీ కోసమే... !**

**మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉబ్బపెల్లి శ్రావణ్ కుమార్**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, జులై, 03(నిజం చెప్తాం న్యూస్ )మహబూబాబాద్ పట్టణంలోని శనివారం నాడు సాధారణ సమావేశంలో ఉబ్బపెల్లి శ్రావణ్ మీడియాతో మాట్లాడుతూ 2014 లో కాంగ్రెస్ తరపున 21 మంది ఎమ్మెల్యే లు గెలిస్తే అందులో ఏడుగురిని బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు వీరిలో కాలే యాదయ్య (చేవెళ్ల ), రెడ్యా నాయక్ (డోర్నకల్), పువ్వాడ అజయ్ (ఖమ్మం), చిట్టెం రామ్మోహన్ రెడ్డి ( మక్తల్), నల్లమోతు భాస్కర్ రావు (మిర్యాలగూడ ), విఠల్ రెడ్డి (ముథోల్ ), 7. కోరం కనకయ్య( ఇల్లందు) ఉన్నారు.తెలుగుదేశం పార్టీ నుంచి 15 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. వీరిలో ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రన గర్ ), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి ), మాధవరం కృష్ణారావు (కూకట్ పల్లి), మాగంటి గోపినాథ్ (జూబ్లీహిల్స్), కేపీ వివేకానంద (కు త్బుల్లాపూర్), రాజేందర్ రెడ్డి (నారాయణపూర్),మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం), తీగలక్ర ష్ణారెడ్డి (మహేశ్వరం), చల్లా ధర్మారెడ్డి (పరకాల ), తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్ నగర్), సాయన్న (కంటోన్మెంట్) ఉన్నారు. వైసీపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. వీరిలో ఎమ్మెల్యేలు మదన్ లాల్ (వైరా), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), తాటి వెంకటేశ్వర్లు (అశ్వా రావుపేట)తోపాటు ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారుబీఎస్పీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. ఇందులో బీఎస్పీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి ని మంత్రివర్గం లోకి తీసుకున్నారు. మరో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప (సిర్పూర్ కాగజ్ నగర్) ఉన్నారుసీపీఐ నుంచి గెలిచిన దేవరకొండ ఎమ్మెల్యే రవీందర్ నాయక్ ను కూడా బీఆర్ఎస్ చేర్చుకుందఎంపీల విషయానికి వస్తే.. కాంగ్రెస్ నుంచి నల్గొండ ఎంపీగా గెలిచిన గుత్తా సుఖేందర్ రెడ్డిని, టీడీపీ నుంచి ఎంపీగా గెలిచిన చామకూర మల్లారెడ్డిని బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు 2018 లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారిలో, ఆత్రం సక్కు (ఆసిఫాబాద్), సుధీర్ రెడ్డి (ఎల్బీనగర్), సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం), పైలెట్ రోహిత్ రెడ్డి (తాండూరు), బీరం హర్షవర్ధన్ రెడ్డి (కొల్లాపూర్), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్), గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి), రేగా కాంతారావు ( పినపాక ), హరిప్రియ (ఇల్లందు), కందాల ఉపేందర్ రెడ్డి (పాలేరు), వనమా వెంకటేశ్వర్ రావు (కొత్తగూడెం), జాజల సురేందర్ (ఎల్లారెడ్డి) ఉన్నారు2018 లో తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దరు గెలిస్తే వారిద్దరినీ బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు. వీరిలో సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి), మెచ్చా నాగేశ్వర రావు (అశ్వారావుపేట) ఉన్నారు 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీల ను బీఆర్ఎస్ లో చేర్చుకొని మండలిలో కాంగ్రెస్ సభ్యులను లేకుండా చేసిన బీఆర్ఎస్. వీరిలో కె.ఆర్ ఆమోస్, జగదీశ్ రెడ్డి, భాను ప్రసాద్, రాజలింగం, భూపాల్ రెడ్డి, ఆకుల లలిత, సంతోష్ కుమార్, ప్రభాకర్ రావు, కూచుకుళ్ల దామోదర్




రెడ్డి, యాదవరెడ్డి, వెంకట్రావు, రాజేశ్వర్ రావు ఉన్నారు. అదేవిధంగా టీడీపీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర్లు, సలీంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు పూల రవీందర్, జనార్దన్ రెడ్డిని కూడా బీఆర్ఎస్ చేర్చుకుందిఇప్పుడు చెప్పండి బి ఆర్ ఎస్ నాయకుల్లారా ... ఎవరికి సిగ్గు ఉండాలి.పిరాయించిన వారిలో నిబంధనలకు విరుద్ధంగా తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రా రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి తథితరులను మంత్రులను కూడా చేస్తిరి కదా... ?10 ఏళ్ల పాలనలో గుర్తుకు రాలేదా పిరాయింపుల విరుద్ధ చట్టం ముందు మీ బి ఆర్ ఎస్ కు.. సిగ్గు శరం ఉంటే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని కూని చేయాలని కుట్రలు పన్నుతున్న బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలు చూస్తున్నారు తప్పకుండా మీకు బుద్ధి చెబుతారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ యువజన అధ్యక్షుడు చరణ్ గౌడ్ మరియు మండల యువజన అధ్యక్షుడు నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు

**- యువత ఉత్సాహంతో, సమాజ సేవతో కలిసి జరుపుకున్న ఫ్రెండ్షిప్ డే**



న ర్స ం పే ట నియోజకవర్గఇంచార్జి ఆగష్టు 3(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలో ఆగస్ట్ మొదటి ఆదివారం జరుపుకునే స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక యువత ఉత్సాహభరితంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత పెద్దఎత్తున ఒక్కటై, ఆనందోత్సాహాలతో నగరాన్ని సందడిగా మార్చారు.ప్రముఖ కాఫీ షాపులు, పార్కులు, కళాశాలల వద్ద యువత పూలగుచ్ఛాలు, గిఫ్టుల మార్పిడి చేస్తూ స్నేహాన్ని వేడుకలుగా మార్చుకున్నారు. సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపుకుంటూ సెల్ఫీలు, గ్రూప్ ఫోటోలు తీసుకుని అనుభూతులు పంచుకున్నారు.ఈ సందర్భంగా కొంతమంది యువకులు స్థానిక అనాథ ఆశ్రమాన్ని సందర్శించి పిల్లలకు పౌష్టికాహారం, బిస్కెట్లు, గిఫ్టులు పంపిణీ చేశారు. వారి సేవా కార్యక్రమం హృదయాన్ని హత్తుకునేలా ఉంది.ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు పేర్కొన్నారు స్నేహితులు జీవితానికి వెలకట్టలేని బంధం. వాళ్లే మన బలాలు, వాళ్లే మన మద్దతు. వారిని తలచుకుంటూ ఈ రోజు మనం జ్ఞాపకాల పంట కాచుకోవాలి.సాయంత్రం సమయంలో యువత బహిరంగ ప్రదేశాల్లో చిన్నచిన్న కలయికలుగా సమావేశమై, కేక్ కట్ చేసి, ఆనందంగా ఈ ప్రత్యేక దినాన్ని జరుపుకున్నారు.

# గొల్ల కురుమలు సంఘటితమై ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుండాలి.

**- గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.**
**- వెలికట్ట గ్రామంలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు.**



తొర్రూరు ఆగస్టు 03(నిజం చెప్తుతాం )గొల్ల కురుమలు సంఘటితమై రాజకీయ ఆర్థిక రంగాలలో ముందుండాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ కోరారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ సభ్యత్వ నమోదును గ్రామ పెద్ద గొల్ల పోసాని రాములు సొసైటీ అధ్యక్షులు నక్క కొమురెల్లి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఇటీవల బ్లూ టంగ్ వ్యాక్సిన్ (నీలి నాలుక) ఉచితంగా వేస్తున్నారని గొర్ల కాపర్లు పశువైద్యంతో మాట్లాడి వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నేటి గొల్ల కురుమ యువత సంఘటితమై రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని.... గొల్ల కురుమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు కూడా సిద్ధం కావాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గొర్ల కాపరుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో హక్కులను సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, వెలికట్ట గ్రామ యాదవులు యువకులు గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల గృహ నిర్మాణానికి భూమి పూజ..



తొర్రూరు ఆగస్టు 03(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలం చెర్లపాలెం గ్రామంలో ఆదివారం నాడు ఘనంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , ఆమె భర్త శ్రీ రాజారాంమోహన్ రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి , ఆమె భర్త శ్రీ డా, రాజేందర్ రెడ్డి కలిసి తమ సొంత గ్రామమైన చెర్లపాలెంలో నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై నేతల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళా సంఘాల నాయకురాళ్లు, యువజన ప్రతినిధులు నేతలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ. చెర్లపాలెం మా కుటుంబానికి అత్యంత ఆత్మీయమైన గ్రామం. ఇక్కడ ఇల్లు నిర్మించుకోవాలనే మా కల నేడు భూమి పూజతో నరవేరుతోంది. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాం, అని తెలిపారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామ ప్రజలతో కలిసి మమేకమవుతూ, సమస్యల పరిష్కారానికి ముందుండడమే మా బాధ్యతగా భావిస్తున్నాం. ఇల్లు పూర్తయ్యాక గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాము అని అన్నారు..కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ యువజన నాయకులు, మహిళ నాయకులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన, మంత్రులు..




రామగుండం ఆగస్టు 3, (నిజాం న్యూస్) పెద్దపల్లి జిల్లా, అంతర్గాం మండలం మండల కేంద్రంలో.. రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ ఆధ్వర్యంలో పాలు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా.. రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మంత్రుల చేత రామగుండం ఎత్తిపోతల పథకం, రేషన్ కార్డుల పంపిణీ, ప్రమాద బీమా చెక్కుల పంపిణీ,పలు అభివృద్ధి కార్యక్రమాలను.. ప్రజలకు నిత్య అవసరాలైనటువంటి వాటిని అందించడం జరిగిందని,దీనిలో భాగంగానే రామగుండం ఎత్తిపోతల పథకం మొత్తం అంచనా రూ.75.742 కోట్లు, ఆయకట్టు స్థిరీకరణ 13.396 ఎకరాలకు సాగునందించే విధంగా..స్థిరీకరణ చేయడం జరిగిందని, అలాగే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు చివరన ఉన్న చిన్న, సన్నకారు రైతుల భూములు,ఎల్లంపల్లి ప్రాజెక్టు పక్కన ఉన్నందున సాగునీటికి శాశ్వత పరిష్కారం కోరడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం జీవోఆర్ టీ నెంబర్ 126 న,తేదీ: 16:2018 ద్వారా.. రామగుండం ఎత్తిపోతల పథకం నాకు రూపాయలు 75.74 కోట్ల కు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని,ఈ పథకం ద్వారా రామగుండం నియోజకవర్గం పరిధిలోని చిన్న నీటిపారుదల చెరువులతో సహా ఎస్ ఆర్ ఎస్ పి 17 డి83 చివర ఆయకట్టు స్థిరీకరించడానికి, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి,నీటిని ఎత్తిపోయడం జరుగుతుంది. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా ప్రయోజనం పొందు గ్రామాలు అంతర్గాం ఆకనపల్లి మద్దిరాల మురుమూరు, ఇసంపేట,కొట్టాల, ఎల్లంపల్లి, బ్రాహ్మణపల్లి, ఎక్లాస్పూర్,గోలివాడ, సోమనపల్లి,కుక్కల గూడూరు,పొట్యూరు మొత్తం ఆయకట్టు 12 50 ఎకరాలకు నీరు అందించే విధంగా.. ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. రామగుండం ఎత్తిపోతల పథకం 27 ఇల్లు ద్వారా పంప్ హౌస్ స్థానం,హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ డి పంప్ హౌస్ సమీపంలోని, మురుమూరు పంప్ హౌస్ స్థానం విడుదల చేసే,ఛానల్ స్థానం ఆకనపల్లి పంపుల సంఖ్య టూ..నంబర్స్ పైప్ లైన్ పొడవు 5.60 కిలోమీటర్స్ పైప్ లైన్ వ్యాసం 2.0 మీటర్ ఒకే వరుసలో..మొత్తం 5.05 ఫ్యూమిక్స్ 2.0=10 నీటిని లిఫ్ట్ చేయు ఎత్తు 42 మీటర్లు దీనికి విద్యుత్ అవసరం రెండు ఇంటూ 1.55 = 3.10 మైదా వార్సు మొత్తం పంపింగ్ రోజుల సంఖ్య 180 రోజులు పని చేస్తుందని, రామగుండం ఎత్తిపోతల పథకం 17 ద్వారా పంప్ హౌస్ స్థానం కుక్కల గూడూరు ప్యాకేజీ ఆరు ఇంటెక్ గ్రావిటీ కెనాల్ దగ్గర దీనిని బండల వాగు ట్యాంకు నుండి,విడుదల చేయడం జరుగుతుందని,దీనికి పంపల సంఖ్య టూ నంబర్స్ పైప్ లైన్ పొడవు 4.375 కిలోమీటర్లు పైప్ లైన్ వ్యాసం 0.17 మీటర్ ఒకే వరుస మొత్తం విడుదల అయ్యేది 0.5 క్యూ మెట్రిక్స్ 2/8.82 క్యూ6 ఇస్ ఈక్వల్ టు 17.65 క్యూ6 నీటిని 51 మీటర్ల ఎత్తు నుండి,విడుదల చేయడం జరుగుతుందని,దీనికి విద్యుత్ అవసరం రెండు ఇంటు 180=360 ఉపయోగపడుతుందని దీనికి పంపింగ్ 180 రోజులు పనిచేస్తుందని, రాబోయే కాలంలో.. రామగుండం నియోజకవర్గం లోని ప్రజలకు మరెన్నో ప్రభుత్వ పథకాలను తెచ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా, అన్ని సంక్షేమ పథకాలను తప్పకుండా అందించడం జరుగుతుందని, రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో.. రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్,మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు విజయ రమణారావు, సత్యం సంబంధిత ప్రభుత్వ అధికారులు,పోలీసు అధికారులు,ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునెలా ప్రాజెక్టుల నిర్మాణం







రామగుండం ఆగస్టు 3, (నిజం న్యూస్) రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిరామగుండంలో.. ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషిరామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్.గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునెలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు,రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో..మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా,75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు,బ్రాహ్మణ పల్లి,ఎల్లంపల్లి సోమనపల్లి,మద్దిరాల, తొట్యాల పురం మొదలగు గ్రామాలకు,17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు,నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు.ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు.స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని,గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు.ఏపీ పునర్విభజన చట్టం,నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని,దీనిని అన్ని వేదికలలో,న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు ఆందించలేదని అన్నారు.సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు.తుమ్మిడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు.3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని,అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు,భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు.3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ,నీటి పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు.గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం,పెద్దపల్లి ఉన్నాయని,ఇక్కడ సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు.ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని,ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు.ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు.8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85 శాతం జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా..సరఫరా చేస్తున్నామని అన్నారు.అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు,అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని,నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు.టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని,కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్,కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని,ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు.లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని,ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు.రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దారి లేని గూడెం కి వెళ్లి అంబులెన్స్ లో సుఖప్రసవం చేసి తల్లి బిడ్డలు క్షేమం..

**- 108 సిబ్బంది సహసం.**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:చుట్టూ చీకటి,దట్టమైనటి అడవి, సరిగా కాలి నడకకు నోచుకోనిగొత్తికోయగూడెం,బురద రోడ్డును దాటుకొని ఎలాగైనా వైద్య సేవలు అందించాలనే సహనంతో ముందుకు సాగుతున్న క్రమంలో బురద రోడ్డులో అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి, మైలు దూరం నడిచి గర్భిణీ స్త్రీని కుటుంబ సభ్యులు సహకారంతో తీసుకొచ్చి అంబులెన్స్ లో సుఖ ప్రసవం చేసిన ఆపద్బాంధవులు అంబులెన్స్ సిబ్బంది.వివరాల్లోకి వెళ్తే ఏటూరునాగారం మండలం గుండెంగవాయి గ్రామానికి చెందిన అవులం సునీత 30 సంవత్సరాలుపురిటినొప్పులతో బాధ పడుతూ స్థానికుల సహాయం తో 108 కి. సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది పైలట్ కోటి,ఈఎంటి శివలింగంప్రసాద్ హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్తున్న క్రమంలో బురద మయంగా ఉన్న రోడ్డు అంబులెన్స్ వేళ్ళని పరిస్థితి కాలి నడక మార్గాన మైలు దూరం నడిచి అంబులెన్స్ వద్దకు తీసుకొచ్చి పరీక్షించి, ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సందర్భంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు రాగానే పురిటినొప్పులు అధికం



అవడంతో తక్షణమే స్పదించిన ఈఎంటి శివలింగంప్రసాద్ ఈఆర్సిపి డాక్టర్ మౌనిక సూచనలతో మధ్యాహ్నం 12:11 నిమిషాలకు సుఖ ప్రసవం చెయ్యగా పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం తర్వాత తల్లి బిడ్డలకు కావాల్సిన చికిత్స అందించి తల్లి,బిడ్డలు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి జరిగిన విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు.ఈ ఘటనలో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శివలింగంప్రసాద్, పైలట్ కోటి ,గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ఉన్నారు.ప్రమాదం నుండి కాపాడిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ,ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు,బురద నీటిలో జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు

రామగుండం ఆగస్టు 3,నిజం న్యూస్)ఈ..రోడ్డు పై ప్రయాణం ప్రమాదం.పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న ఆర్జీ వన్ యాజమాన్యంచెత్త కుప్పలు తొలగించి రోడ్డు పై నీరు రాకుండా చర్యలు తీసుకోవాలిరాత్రి పూట లైటు లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలి.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు,రోడ్డు అంతా బురద నీటిలో ఉందని,దీని పై వెళ్ళే వాహన దారులు, ప్రజలు,కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే ఇట్టి రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించి,రోడ్డు పై బురద నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో..ఆర్జీ వన్ యాజమాన్యం ను డిమాండ్ చేశారు.గత కొన్ని నెలలుగా ఈ రోడ్డు అంతా బురద నీరు ప్రవహించడం వల్ల రోడ్డు పై వెళ్ళే వాహన దారులు జారి పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు ఉన్నాయని వాటిని తొలగించక పోవడం వల్ల రోడ్డు పై వెళ్ళే వారికి దుర్వాసన వస్తుందని దీని వల్ల వారు అనేక వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ రోడ్డు పై నిత్యం సమీప గ్రామాలైన జనగామ,సుందిల్ల, ముస్త్యాల



కు చెందిన ప్రజలు మరియు గోదావరిఖని లో ఉన్న వివిధ కాలనీలకు చెందిన ఉద్యోగులు,కార్మికులు విధులకు హాజరు కావడం కోసం జిడికె వన్ ఇంక్లైన్,టూ ఇంక్లైన్,టూఏ ఇంక్లైన్ మరియు 11ఏ ఇంక్లైన్ లకు వందలాది మంది వెళ్తారని ఆయన పేర్కొన్నారు.కనుక సింగరేణి యాజమాన్యం స్పందించి జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు పోయకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డు పై నీరు రాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇట్టి రోడ్డు పై రాత్రి పూట లైటు లు వెలగడం లేదని, వెంటనే లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అన్నం పెట్టి.. అండగా నిలిచి

**- నిర్వాసితులకు కొండంత భరోసానిచ్చిన ఎమ్మెల్యే**

జడ్చర్ల ఆగస్టు3, (నిజం చెపుతాం)ఉదండాపూర్ నిర్వాసితులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి భరోసా %-% రూ.250 కోట్ల ప్యాకేజీ మంజూరుకు కృషినిర్వాసితుల గుండెల్లో గౌరవ స్థానం సంపాదించిన ఎమ్మెల్యే వెళ్లి అన్నం వడ్డించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆత్మీయతకు నిర్వాసితుల నుంచి ఘన అభినందన డిసెంబర్ 9లోపు ప్యాకేజీ పూర్తి చెల్లింపు సీఎం హామీని తెలియజేసిన అనిరుధ్ రెడ్డి ఆర్%డ%ఆర్ ప్యాకేజీ విధులను విడుదల చేసిన శుభ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు. విలక్షణ రాజకీయ లక్షణాలతో రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు వినూత్న రీతిలో వేల మందికి భోజనం పెట్టి వారికి రావలసిన ప్రతి పైసా అందే వరకు వారికి అండగా నిలుస్తానని దీనికోసం ఏం చేయడానికైనా తాను సిద్ధమేనని ప్రకటించి నిర్వాసితుల గుండెల్లో కొండంత భరోసా నింపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితుల గూడును గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టించుకో పోగా వారి సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో వారికి అండగా నిలబడతానని అవసరమైతే సర్కారుతోనైనా కలబడుతానని హామీ ఇచ్చి రంగంలోకి దిగిన అనిరుద్ రెడ్డి తన నిర్విరామ ప్రయత్నాలతో ఒకవైపు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని రూ.25 లక్షల కు పెంచే విషయంగా ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెస్తూనే, మరొకవైపు మూడు విడతలుగా రూ.250 కోట్లను నిర్వాసితుల ప్యాకేజీ కోసం మంజూరు చేయించారు. లక్షల మంది రైతుల బాగు కోసం ఉదండాపూర్ నిర్వాసితులు చేసిన త్యాగం అమూల్యమైనది. ఆ త్యాగదనుల కోసం చివరి వరకు తాను అండగా నిలబడతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఉదండాపూర్ ప్రాజెక్టు లో భాగమైన వల్లూరు గ్రామం వద్ద వేలాదిమంది నిర్వాసితులతో సహపంతి భోజనం చేశారు.వారికి



తానే స్వయంగా అన్నం వడ్డించారు. పుట్టి పెరిగిన ఊర్లను, ఇళ్లను పోగొట్టుకుంటున్నామన్న బాధతో కంటతడి పెట్టుకుంటున్న వారికి భుజం తట్టి ధైర్యం చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు ఫోన్ చేసి ఉదండాపూర్ భూ నిర్వాసితులకు మనం అండగా ఉండాలి, నీవు వెళ్లి వారికి నా తరపున భోజనం పెట్టమని చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డిసెంబర్ 9వ తారీకు లోపు ఉదండాపూర్ భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను పూర్తిగా చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసితులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అనిరుద్ రెడ్డి గవర్నమెంట్ అని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఘనంగా.. సన్మానించిన, రామగుండం మాల సంఘం నాయకులు..

రామగుండం ఆగస్టు 3, (నిజం న్యూస్) కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామిని, శనివారం పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమంలో.. రామగుండం మాల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో..మాల సంఘం రామగుండం అధ్యక్షులు సోగాల వెంకటి,టీం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్,నాయకులు మర్రి ఐలయ్య,మొక్క సుదర్శన్,ఎరుకల లక్ష్మణ్ రావు, కత్తెరమల్ల రమేష్, జూపాక పోషం,కొండ కుమార్,బడికెల రవి,గడ్డం నారాయణ,అందుగుల లింగయ్య, దాసరి కిష్టయ్య, ఎరుకల లింగమూర్తి,దేవ వెంకటేశం,బొమ్మక వెంకటేశ్వర్లు,నూకల మొందయ్య,దావు రమేష్,గడ్డం వెంకటేశ్వర్లు,సాగే కృష్,పిట్టల వెంకటి,దాసరి



వెంకటేశ్వర్లు,నంది నాగేశ్వర్రావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిజాం నగర్ గ్రామ ప్రజల రుణం తీర్చుకుంట

**- ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామపంచాయతిని అభివృద్ధి చేస్తాలి**

డిండి ఆగస్టు 03, నిజంచెపుతాం :డిండి మండలములో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాం నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే నిజాం నగర్ గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు నిజాం నగర్ గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నిజాం నగర్ గ్రామ వాసి, యువజన కాంగ్రెస్ పార్టీ డిండి



(గుండ్లపల్లి) మండల కార్యదర్శి వింజమూరి సత్యనారాయణ అన్నారు.శనివారం సత్యనారాయణ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడిన నిజాం నగర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో నిజాం నగర్ గ్రామ పంచాయతీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సత్యనారాయణ నిజాం నగర్ గ్రామ పంచాయతీ ప్రజలకు తెలిపారు.

# కూటమికి బాయ్ బాయ్ వైసీపీకి జై అంటున్న జి.కే నాయుడు

బాపట్ల (నిజం చెపుతాం) మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పుట్టినరోజు సందర్భంగా,బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల మండలం కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జి.కే నాయుడు తెలుగుదేశం పార్టీ వీడి,బాపట్ల జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నా మన చక్రపాణి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైసీపీ యువజన విభాగం సెక్రటరీ మల్లెల పవన్, వైసిపి పార్టీకి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు అద్దంకి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు యారంకైలాష్, ఉమ్మారెడ్డి కృష్ణ,సెక్రటరీ పోతర్లంక నారాయణ,ట్రెజరరీ మార్పు లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పల్లెకొండ రాజు, జాయింట్ సెక్రెటరీ తోకల చంటి తదితరులు పాల్గొన్నారు



# ఎరుకల కులాన్ని అభివృద్ధికి కృషి చేయాలి

తొర్రూరు ఆగస్టు 03 (నిజం చెప్పుతాం) ఎరుకల కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ నడిగడ్డ శ్రీనివాస్ కోరారు.ఆదివారం హైదరాబాదులో ఆ సంఘం 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తొర్రూరు డివిజన్ నుండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎరుకల కులస్తులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు.ఎరకల కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎరుకల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు నడిగడ్డ సంపత్, పట్టణ అధ్యక్షుడు నడిగడ్డ సదానందం, నాయకులు నడిగడ్డ



మధు,నడిగడ్డ సాయి, నడిగడ్డ అంజి, అంగిడి వీరేందర్, నడిగడ్డ సాగర్, నడిగడ్డ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకరణ మహోత్సవం

**- బాపట్ల ఎమ్మెల్యే**

బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ గా మద్దిబోయిన తిరుపతయ్య గారు, మెంబర్స్ మార్పు పద్మారావు గారు,కొసనా రామయ్య గార్లతో ప్రమాణ స్వీకారం చేయించి



వారికి అభినందనలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శవేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పమిడి భాస్కరరావు,పిట్ల వేణుగోపాల్ రెడ్డి మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గ్రామ దేవత (ముత్యాలమ్మ ) బోనాల పండుగ కార్యక్రమం

**- నిర్వహణ- ఎర్నేని వెంకటరత్నం బాబు**

కోదాడ, ఆగస్టు 03 ( నిజం చెపుతాం న్యూస్ ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా దండు ముత్యాలమ్మ గ్రామ దేవత కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ పట్టణ మాజీ సర్పంచ్, ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో మేళ తాళలతో, డిజె సౌండ్ లతో, డప్పుల వాయిద్యములతో ఎడ్లబండి ప్రభతో కోదాడ పట్టణపుర వీధులలో ఊరేగింపుతో తిరుగుతూ



శ్రీ దండు ముత్యాలమ్మ గ్రామ దేవతకి బోనాల సమర్పణ భక్తిశ్రద్ధలతో జరిగించినారు. ఈ సందర్భంగా ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ, మన కోదాడ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కొన్ని దశాబ్దాలుగా కొలువైయున్న దండు ముత్యాలమ్మ గ్రామ దేవత దయవల్ల ఒకప్పుడు కోదాడ పట్టణం చిన్నగా కొద్దిమంది ప్రజలతో ఉండగా, ఆ చల్లని తల్లి దయతో, దీవెనలతో ఆశీస్సులతో, ఈరోజు కోదాడ పట్టణం కనుచూపు వరకు విస్తరించి ఒక పెద్ద పట్టణముగా ఆర్థికంగా సామాజికంగా సాంఘికంగా విద్యాపరంగా ఎంతో అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతున్న తరుణం ఇది. ఇంకా భవిష్యత్తులో కోదాడ పట్టణం మరియు పరిసరాల ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మరియు పట్టణ పరిసర ప్రాంతం నుండి అనేకమంది అమ్మవారి భక్తులు కార్యకర్తలు, అభిమానులు, మరియు పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, చింతలపాటి శ్రీనివాసరావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ళ కృష్ణారావు, నలజాల శ్రీనివాసరావు, కోదాడ పట్టణ ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో గంటలో దర్శనం అసాధ్యం..

తిరుమల శ్రీవారి భక్తులకు గంట లేదా రెండు గంటల్లో దర్శనం కల్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగించాలన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆలోచనపై రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అసాధ్యమని, ఈ ఆలోచనను విరమించుకోవాలని ఆయన టీటీడీకి సవినయంగా విజ్ఞప్తి చేశారు. ఏఐ పేరుతో అనవసరంగా ధనాన్ని వృథా చేయడం కంటే, ఆ నిధులను భక్తుల సౌకర్యాల మెరుగుదలకు వినియోగించడం మేలని ఆయన హితవు పలికారు.

# బూరుగడ్డ గ్రామంలో శ్రీ నమ్మాళ్వారుల మనవాళ మామునుల ఉత్సవమూర్తుల దివ్య ప్రతిష్ట కార్యక్రమం

హుజూర్నగర్ మండలం ఆగస్టు 3 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం మురుగడ్డ గ్రామంలో వేచి ఉన్న శ్రీ శాల్మలి కంద ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానములో ఈరోజు మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు శ్రీ నమ్మాళ్వరుల మనవాళ మమునుల ఉత్సవ మూర్తుల దివ్య ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది శ్రీమాన్ ముడం బై పవన్ కుమార్ చార్యులు ఆస్థాన యజ్ఞచార్యులు సప్త సోదరులు స్థానాచార్యులు మరియు అర్చక స్వాములు వారి ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు శ్రీమన్ కందాల గిరిధరాచార్యులు ధర్మపత్ని కోమలి దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీమన్ వేదాంత కృష్ణమాచార్యులు ధర్మపత్ని సుజాత దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు ఇట్టి కార్యక్రమాలకు సహకరించిన వారు శ్రీ ములుగు భాస్కర్ ప్రసాద్ ధర్మపత్ని వీణ దంపతులు 10116 రూపాయలు సమర్పించినారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యారగాని గురవయ్య ధర్మకర్తలు తెలిపిశెట్టి హరీష్ కుమార్ గంధం అంజయ్య కోలా కృష్ణ ప్రసాద్ వేముల నరసింహారావు పెనుబల్లి హనుమంతరావు మేరుగా కవిత ఆలయ కార్య నిర్వహణ అధికారి



ఎంపీ లక్ష్మణరావు అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు ముడుంబై రంగాచార్యులు ముడం బై మధుసూదనాచార్యులు ముడం బై లక్ష్మీనాధాచార్యులు మరియు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్త యారగని పూర్ణ కాసాని గోపాలం మూడుగుల లింగయ్య కొత్త కళావతి అనుసూర్యమ్మ అరుణమ్మ అన్నపూర్ణ నాగమణి లక్ష్మి అరుణ మంగమ్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మరియు సిబ్బంది భక్తి భావంతో పాల్గొన్నారు

# నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ సున్నం రాజయ్య..






**- సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ప్రదర్శన- వర్ధంతి సభ**

భద్రాచలం ఆగస్టు 3(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే సున్నం రాజయ్యకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే రమేష్ లు పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 5వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించడం జరిగింది. ముందుగా సున్నం రాజయ్య స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బి. నర్సారెడ్డి లు సున్నం రాజయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నాయకులు మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం లో మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి కోసం కామ్రేడ్ సున్నం రాజయ్య నిరంతరం పరితపించారని అన్నారు. నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్స్ సున్నం రాజయ్య అన్నారు. సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా భద్రాచలం నియోజకవర్గం సమస్యలతోపాటు సమస్త ప్రజలు, కార్మిక, ఉద్యోగ వర్గాల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో విద్యా, వైద్యం,మౌలిక సదుపాయాల కొరకు, పోడు భూముల పట్టాల సాధన కోసం ఎనలేని కృషిచేసిన ఆదివాసి ఆత్మ బంధువు సున్నం రాజయ్య అని అన్నారు. నేటి యువతకు సున్నం రాజయ్య జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు. నేడు భద్రాచలం నియోజకవర్గం సొంతం, స్వార్థం తప్ప ప్రజలు బాధలు పట్టని ప్రజా ప్రతినిధులు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించని వారు నేడు ప్రజాప్రతినిధులుగా ఉండడం మన దౌర్భాగ్యం అని అన్నారు నేడు దేశంలో మతోన్మాద శక్తులు కార్పొరేట్ శక్తులతో కలిసి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవశ్యకత మన మీద ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే రాజయ్య,కి ఇచ్చే ఘన నివాళి అని వారు అన్నారు. ఈ సభలో పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు యు జ్యోతి, కుంజ శ్రీనివాస్,జీవనజ్యోతి,బి కుసుమ,ఎస్ అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, కొలగాని రమేష్, ఎస్..డి.ఫిరోజ్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, అధ్యక్షులుఆది,ప్రజానాట్యమండలి నాయకులు గౌతమి, డి మాధవరావు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, దుమ్ముగూడెం మండల నాయకులు బుల్లి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో కాంస్య పతకం

**- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 03 (నిజం చెపుతాం)నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాకులలో కీలకంగా నిలిచిన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్‌కు కాంస్య పతకం లభించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో పెంబి బ్లాక్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో నాల్గవ ర్యాంకు



రావడం గర్వకారణం. ఇది సమిష్టి కృషికి నిదర్శనం. ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్‌గా మారిన పెంబి మనందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ పోషకాహారం అందజేతలో వందశాతం పనితీరు, భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల పంపిణీలో 94 శాతం పురోగతిని పెంబి బ్లాక్ సాధించిందని కలెక్టర్ వివరించారు.

# మహా గర్జన సభను జయప్రదం చేయండి

**- ముఖ్య అతిథిఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ**

అదిలాబాద్ ఆగస్టు 03,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్లో మధ్యాహ్నం 3 గంటలకు ఆసర, చేయూత పింఛన్దారుల సన్నాహక మహా గర్జన సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. కావున అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులు ఈ ఒక సభకు వేలాదిగా తరలివచ్చి పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం ఈ సందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట సుభాష్ మాదిగ, వికలాంగుల



నాయకులు నాందేవ్, విలాస్, నివర్తి, అంజద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇల్లు నీరుపేద కుటుంబాలకు ఇవ్వాలి

ఇచ్చోడ ఆగస్ట్ 03,( నిజం చెపుతాం న్యూస్ టుడే) అదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలోని 170 సర్వే నెంబర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను తోకల గంగమ్మ తెలుగుదేశం టౌన్ ప్రెసిడెంట్ అదిలాబాద్ ఆదివారం సందర్శించడం జరిగింది . ఈ డబల్ బెడ్ రూములు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కానీ ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడంలేదని తోకల గంగమ్మ మాట్లాడుతూ అన్నారు. ఈ డబ్బులు బెడ్ రూమ్ లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వనీ అన్ని కుల సంఘాలు కలిసి, అన్ని రాజకీయ పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీ గద్దెదించే ప్రయత్నం చేస్తామన్నారు. పేద ప్రజలకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అలాగే ఈ ఇళ్ల



గురించి కలెక్టర్ చొరవ తీసుకోవాలని హెచ్చరిస్తున్నాం మరియు డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం కార్యక్రమంలో బట్టు గంగమ్మ, అర్జునబాయి,సురేఖ, షబన్న, సోనం కౌర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ భగత్ సింగ్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా లాకావత్ సుధాకర్ నాయక్ ఎన్నిక!!

జన్నారం,ఆగస్ట్ 03,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో గల కొత్తగూడ భగత్ సింగ్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా సుధాకర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా మల్యాల రాజం,కొండుకూరి సుధాకర్,ప్రధాన కార్యదర్శిగా నాగుల రాజన్న,క్యాషియర్ గా దుర్గం వినోద్,ప్రచార కార్యదర్శిగా బాణావత్ నిలయ్య వీరిని కొత్తగూడ భగసింగ్ నగర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- 1969 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నెన్ సింగ్ చౌహన్ బీఆర్ఎస్ లో చేరిక**

**- గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లి**

నేరడిగొండ ఆగస్ట్ 03,(నిజం చెపుతాంన్యూస్ టుడే) నెరడిగొండ మండలంలోని కిష్టపూర్ గ్రామానికి చెందిన నెన్ సింగ్ చౌహన్ గారు 1969 లో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 56 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు సోలంకి ఉత్తం మరియు పలువురు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెన్ సింగ్ చౌహన్ మాట్లాడుతూ 56 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని పార్టీ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డానని కానీ ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి సీఎం చేయడంతో ఆయన సీనియర్లకు తగిన గౌరవం ఇవ్వట్లేదని ప్రజా పాలన



పేరుతో రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేయడాన్ని చూసే పార్టీ మారాలని నిర్ణయించుకొని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీయ పార్టీ కాదని తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన శ్రీరామ రక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహాలు చేయడం కొత్త కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గీత కరణ్,గులాబ్, మదన్ తదితరులు ఉన్నారు

# ముగ్గురు కనబడటం లేదు

ఇచ్చోడ ఆగస్టు 03,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలో నవేగావ్ గ్రామానికి చెందిన మబ్బువాడ్ గంగామణి భర్త మబ్బువాడ్ సంతోష్ వయస్సు 30 సంవత్సరాలు, వీరిద్దరికీ ఒకకూతురు సుస్మిత వయస్సు 9 సంవత్సరాలు, ఒక కుమారుడు మబ్బువాడ్ మారుతి వయస్సు 8 సంవత్సరాలు ఈ ముగ్గురు తేదీ 31-0 7-2025 రోజు గురువారం నాడు నవ్వేగం గ్రామం నుంచి పుట్టింటి ఇల్లు కౌట గ్రామానికి పోతున్నానని చెప్పి గురువారం మధ్యాహ్నం 3 మూడు గంటలకు వెళ్లిపోయారు. ఆ రోజు నుంచి తల్లి కూతురు కొడుకు కనబడడం లేదు ఎవరికైనా ఆచూకీ తెలిస్తే క్రింది ఫోన్ నెంబర్లకు మాచారం ఇవ్వగరని, భర్త కోరుతున్నాడు. 7989547200,8008489124



# వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరిక

నర్సంపేట నియోజకవర్గఇంచార్జి ఆగష్టు 3(నిజం న్యూస్) చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ గారి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరిక %ా%ఈ సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించి రాణా ప్రతాప్ రెడ్డిలి గారు మాట్లాడుతూ మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని



ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ గారు,ప్రదాన కార్యదర్శులు మురహరి విజయ్ గారు,కిసారి సాంభరాజు గారు,జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు గారు,శంకరం తండా బూత్ అధ్యక్షులు భూక్యా లచ్య గారు,లింగన్న,మహిళా మోర్చా మండల నాయకురాలు బానోత్ వీరమ్మ

# పేదల పక్షపాతి - భూక్య జంపన్న...



ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోములుగు నియోజకవర్గంలో వేలాది మందికి లబ్ధి %-% సేవా పథకాలతో ప్రజాభిమానాన్ని గెలుచుకున్న బి ఆర్ ఎస్ నాయకుడుములుగు నియోజకవర్గంలో సామాజిక సేవకు మరో పేరు భూక్య జంపన్న. బి ఆర్ ఎస్ నాయకుడిగా మాత్రమే కాకుండా, పేదల మిత్రుడిగా, అవసరాల సమయంలో అండగా నిలిచే వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ఇప్పటివరకు నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి.ఉచిత కంటి వైద్య శిబిరాలు %-% 2037 మందికి కంటి వెలుగు ఇప్పటివరకు 19 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, 2037 పైచిలుకు పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి, మళ్లీ వెలుగు చూసేలా చేశారు.పది వేల మందికి ఆరోగ్య పరీక్షలు %-% ఉచిత మందులువైద్య శిబిరాలు, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి 10,000 మందికి బి.పి., షుగర్ సహా అనేక టెస్టులు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఉపాధి కోసం మెగా జాబ్ మేళావందలాది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించి, అనేక మందికి ఉద్యోగాలను అందించారు.విద్యార్థులకు అండగా వందలాది పేద విద్యార్థుల పరీక్షా ఫీజులు స్వయంగా చెల్లింపురాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఆర్థిక సాయందూరప్రాంతాల నుండి వచ్చే ఓపెన్ 10వ తరగతి విద్యార్థులకు ఉచిత వసతిసేవా యాత్ర కొనసాగుతోందిభూక్య జంపన్న చేపట్టిన సేవా కార్యక్రమాలు ఇంతటితో ఆగడం లేదు. "ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన చెబుతూ, భవిష్యత్తులో మరిన్ని ప్రజావసర కార్యక్రమాలు చేపడతానని హామీ ఇస్తున్నారు....

# ఐఏఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ..



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ఆగస్టు 3వసుపరి. దుర్గా ప్రసాద్, దొడ్డిగొండ గ్రామస్తుడు,జీకే. వీధి మండలం, పరిస్థితి అల్లూరి జిల్లా వారికి శ్రీ మాధురి. చంటి బాబు, రిపోర్టర్, పెన్ పవర్ ,జీకే. వీధి వారి సూచన మేరకు... ఈ రోజు నేను శ్రీ లోంజా. బాల గంగాధర్ తిలక్మరియు దుమంతి. భవాని ఓంకార్ (మై సన్) వారి సహాయం తో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేసాను ఈ సందర్భంగా ఈ పుస్తకాల్ని నమ్ముకుంటే నీవు జీవితం లో ఉన్నత స్థాయిలో ఉంటావనీ , విద్య ను నమ్ముకున్న వారు ఎవరు మోసపోలేదని చెబుతూ... నీవు కూడా మంచి ఉద్యోగం పొందిన తర్వాత సమాజానికి ఎంతో కొంత (పే బ్యాక్ టు ది సొసైటీ) తిరిగి ఇచ్చేయాలని చెప్పాను.ఈ కార్యక్రమంలో శ్రీ మాధురి. చంటి బాబు, రిపోర్టర్ పెన్ పవర్ వారు మరియు వారి శ్రీమతి పాల్గొన్నారు.

# ఈనెల ఐదున 'చేయూత' రవికుమార్ పుట్టినరోజు..

**- ఆరోజు భారీ సేవా కార్యక్రమాలు**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 3 : -చేయూత సంస్థ వ్యవస్థాపకులు స్థాపకులు మొండి రవి కుమార్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 5 మంగళవారం నాడు జరిగే ఈ సేవా కార్యక్రమంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం కార్యక్రమం తో పాటు ప్రభుత్వ హాస్పటల్లో ఉన్న అనారోగ్య మహిళలకు తోడ్పడే విధముగా మూడు ఉచిత అంబులెన్సు ఏర్పాటు చేస్తున్నారు. కాకినాడ నగరం నుండి సుమారు పది కిలోమీటర్ల లోపు ఈ సేవలను అందజేస్తున్నట్లుగా చేయూత సంస్థ ప్రతినిధులు తెలిపారు. అలాగే రాత్రివేళ ఉద్యోగం చేసుకునే మహిళలకు కావలసిన వాహన సదుపాయం కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధికి ఉపయోగపడే విధముగా కుట్టుమిషన్ల పంపిణీ తో పాటు భారీ అన్నదానం ఏర్పాటు చేసినట్లుగా వారు తెలిపారు. ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారం కిట్లు, మందులు అందచేస్తామని తెలిపారు. ముఖ్యంగా నగరములో రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వెయ్యపడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గత ఐదు సంవత్సరాలుగా ఆదిత్య విద్యా సంస్థల అధినేత శేషారెడ్డి సహాయ సహకారంతో రోగులకు అన్నదానం అందిస్తున్నామని, ఈ మహోన్నతమైన కార్యక్రమం మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. ఆగస్టు 5 మంగళవారం నాడు జరిగే రవికుమార్ పుట్టినరోజు కార్యక్రమంలో నగర ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు,ఇతరులు పెద్ద ఎత్తులో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

# మర్చిపోలేని అనుబంధం





**- బదిలీ పై వెళ్తున్న,సచివాలయ సిబ్బందిని సన్మానించిన గ్రామస్తులు**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల అల్లూరి సీతారామరాజు జిల్లా ఆగస్టు 3 2025 అల్లూరి సీతారామరాజు జిల్లా న్యూస్.ఇటీవల బదిలీపై వెళ్లిన లక్కవరపు పేట సచివాలయ ఉద్యోగులను బొండ్ల చిరంజీవి. మచ్చల కల్యాణ్. సుంకరి శ్రీను ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు . లక్కవరపు పేట సచివాలయ లో 5 సంవత్సరాల 7 నెలలపాటు ప్రభుత్వ సర్వీసులను అందించి ఉద్యోగులుగా కాకుండా ఒక కుటుంబ సభ్యులుగా ఇంతకాలం సేవలు అందించిన సచివాలయ సిబ్బంది కి. కె కోడిసింగి గ్రామంలో గౌరవంగా సన్మాన కార్యక్రమం సెండ్ ఆఫ్ పార్టీ నిర్వహించారు ఇ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు రామ్. కోటి. నిర్మల మాట్లడుతూ. మేము ఉద్యోగంలో చేరిన రోజునుండి బదిలీ అయిన రోజువరకు కె కోడిసింగి గ్రామం ప్రజలతో విడదీయరాని ఆప్యాయత తో కూడిన. పలకరింపులు మర్చిపోలేని అనుబంధాన్ని కలుగజేసింది.ఉద్యోగులం అయినప్పటికీ ఒక కుటుంబ వ్యక్తులలా కె కోడిసింగి గ్రామస్తులతో విడదీయరాని అనుబంధం లా మారింది. ఉద్యోగములో చేరినప్పటినుండి తమ మొదటి వర్క్ కోడిసింగి గ్రామం నుండే మొదలు పెట్టేవారిమి గ్రామస్తులు ఎంతో చక్కగా సహాయకరించేవారు నేడు బదిలీపై వెళుతున్నందుకు బాధగా ఉంది అంటు సిబ్బంది మాట్లడుతూ కన్నీటి పరవంతమయ్యారు . వారి సేవలను గుర్తుచేసుకున్న గ్రామస్తులు బదిలీపై ఎక్కడ ఉద్యోగం చేస్తున్న క్షేమంగా ఉండాలని సన్మానించి ఆశీర్వదించి పంపించారు ఇ సన్మాన కార్యక్రమంలో. గ్రామ మునసబు. వార్డు మెంబర్లు. గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



జడ్చర్ల ఆగస్టు 3, (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని స్నేహ ఫంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రారంభోత్సవం అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన వ్యవసాయ రంగానికి ఆధునిక యంత్ర పరికరాలను అందుబాటులోకి తెచ్చినందుకు షోరూమ్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరాన్ని అందరూ అంగీకరిస్తున్నారు. ప్రస్తుత కాలంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి, దిగుబడిని పెంచుకోవడానికి ఇటువంటి యంత్రాలు చాలా అవసరం. ఈ షోరూమ్ ద్వారా రైతులకు వివిధ రకాల ఆధునిక యంత్రాలు సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయి. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, విత్తనాలు విత్తే యంత్రాలు, నీటిపారుదల పరికరాలు వంటి అనేక రకాల యంత్రాలను ఇక్కడ రైతులు పరిశీలించి కొనుగోలు చేసుకోవచ్చు. షోరూమ్ యాజమాన్యం రైతులకు అవసరమైన సమాచారం, శిక్షణ, సేవలను అందించడం ద్వారా వారికి మరింత సహాయపడాలని కోరుకుంటున్నాము. రైతుల అభ్యున్నతికి దోహదపడే ఈ షోరూమ్ విజయవంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.అనంతరం లక్ష్మీ ట్రాక్టర్స్ షో రూమ్ యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ని శాల్వాతో సత్కరించారు

# కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్లలో డిఆర్ఎమ్ తనిఖీలు





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు ) ఆగస్టు 3 :- విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్ఎమ్ మోహిత్ సోనాకియా కాకినాడ రైల్-పోర్ట్ మౌలిక సదుపాయాల సమగ్ర తనిఖీని నిర్వహించారు.భద్రత, సరుకు రవాణా సామర్థ్యం మరియు సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించాలని రైల్వే అధికారులను ఆదేశించారు.దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్లోని డివిజనల్ రైల్వే మేనేజర్ ( డి ఆర్ ఎం ) మోహిత్ సోనాకియా ఆదివారం కాకినాడ ప్రాంతంలోని కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కాకినాడ టౌన్ స్టేషన్, కాకినాడ పోర్ట్ స్టేషన్ మరియు కాకినాడ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ( కె ఎస్ పి ఎల్ ) లలో విస్తరించి,సరుకు రవాణా నిర్వహణ, భద్రతా సంసిద్ధత మరియు సిబ్బంది సౌకర్యాలను రిశీలించారు.కాకినాడ ఇంటర్మీడియట్ ఓవర్హాల్ ( ఐ ఓ హెచ్) షెడ్ పరిశీలించి అక్కడ నిర్వహణ సిబ్బందితో సంభాషించారు. కోచ్ సర్వీసింగ్ కార్యకలాపాలలో భద్రతా సమ్మతిని పరిశీలించారు. రైలు కార్యకలాపాలు మరియు ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడంలో బ్యాకెండ్ జట్లు పోషించే కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాకినాడలోని రన్నింగ్ రూమ్ తనిఖీ చేసి ఆపరేటింగ్ సిబ్బందికి విశ్రాంతి మరియు రిఫ్రెష్మెంట్ సౌకర్యాలను సమీక్షించారు. సిబ్బంది సంక్షేమం డివిజన్కు అత్యంత ప్రాధాన్యతగా ఉందని ఆయన సిబ్బందికి హామీ ఇచ్చారు.పరిశుభ్రత, పోషకాహారం మరియు డిజిటల్ లాగ్బుక్ వ్యవస్థలలో సిబ్బంది సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. కష్టపడి పనిచేసే సిబ్బందికి ఆయన ప్రశంసలు తెలిపారు.కాకినాడ పోర్ట్ స్టేషన్ లో పోర్ట్ స్టేషన్ యార్డ్, గూడ్స్ సైడింగ్లు మరియు ప్రైవేట్ టెర్మినల్స్తో ఇంటర్ఫేస్లో సరుకు రవాణా నిర్వహణ కార్యకలాపాలను విశ్లేషించారు. కాకినాడ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ( కె ఎస్ పి ఎల్ ) సమన్వయంతో యార్డ్ లేఅవుట్, షంటింగ్, వ్యాగన్లను పరిశీలించారు.కాకినాడ పోర్టు కీలకమైన సరుకు రవాణా కేంద్రమని అన్నారు.తనిఖీ సమయంలో ఆపరేటింగ్, మెకానికల్, వాణిజ్య, భద్రత మరియు భద్రతా విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు డిఆర్ఎమ్ తో పాటు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 03 (నిజం చెపుతాం)పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సానా సతీష్ బాబు నామినేషన్ దాఖలు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 3 :- ఈ నెల 16వ తేదీన జరగనున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 2025-2028 ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజ్యసభ సభ్యులు, సానా సతీష్ బాబు ఆదివారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో తన నామినేషనన్ను దాఖలు చేసారు. తన అభిమానులు, స్నేహితులతో కలిసి సానా సతీష్ బాబు తరలి వెళ్ళి నామినేషన్ పత్రలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు సమర్పించారు.

# ఆర్యవైశ్యల హక్కుల సాధనకై పోరాటానికి బయలుదేరిన నాగారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు




నాగారం ఆగస్టు 03.నిజం చెపుతాం వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఆర్యవైశ్య రాజకీయ రణభేరికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆదివారం హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరి కోసం నాగారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై పోరాటానికి బయలుదేరిన సూర్యాపేట జిల్లా నాగారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు. బయలుదేరిన వారిలో నాగారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్ , ఉపాధ్యక్షుడు బుక్క శ్రీనివాస్, కార్యదర్శి గజ్జం శివాజీ, శ్రీ మూర్తి ,శివప్రసాద్, శంకర్ ,నాగయ్య, యాదగిరి రమేష్, వెంకన్న, శ్రీనివాస్ శ్రీరంగం ,యాదగిరి ,సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ 2వ స్టేట్ పోలీస్ డ్యూటీ మేట్ లో ఎస్ఐ గంజి స్వప్నకు 3 మెడల్స్

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడో స్థానం**



భద్రాచలం ఆగస్టు 3(నిజం చెబుతాం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ 2వ స్టేట్ మీట్ లో 2025 పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడవ స్థానం లభించింది. ఈ పోటీలలో భద్రాచలం ఎస్సై గంజి స్వప్న 3 మెడల్స్ సాధించారు. (2 సిల్వర్ మెడల్స్, 1 బ్రాస్ మోడల్) క్రైమ్ ఇన్వెస్టిగేషన్ క్రిమినల్ లా (రిటన్ టెస్ట్), ఫోరెన్సిక్ సైన్స్ (రిటన్ టెస్ట్) , సైంటిఫిక్ అండ్ ఇన్వెస్టిగేషన్ (ఐఓ ఫోటోగ్రఫీ) లో పోటీలలో మెడల్స్ సాధించారు. అదేవిధంగా జూలై నెలలో వరంగల్ లో జరిగిన జోనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా అధికారులు పలువురు స్వప్నకు అభినందనలు తెలిపారు. స్టేట్ లెవెల్ లో 3 , జోన్ లెవల్ లో 2 మెడల్స్ సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా త్వరలో జరిగే నేషనల్ స్థాయి 69వ యూపీ నేషనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న పాల్గొననున్నారు.

# దేశభక్తి జన్ బెస్ట్ అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ మచ్చ రమేష్




ఆత్మకూర్(ఎం) ఆగస్టు3(నిజం చెపుతాం) సర్వేపల్లి గ్రామానికి చెందిన మచ్చ రమేష్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అనుకున్నారు.79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ,ఏర్పాటు చేసిన సన్మాన కా ర్య క్ర మం లో అభినందించారు.ఈ సందర్భంగా వీరు సంతోషం వ్యక్తం చేశారు.తేనేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల ఎంపీ సెంట్రల్ స్పీకర్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు వి.మధుసూదన్ చారి,ఎమ్మెల్సీ మాజీ ఎంపీ వి హనుమంతరావు,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రెస్ అకాడమీ చైర్మన్ సత్యనారాయణ, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ మినగా గోపి పరమేశ్వర్లు న్యాయవాదులు రాజకీయ నాయకులు పలు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుస్తకాలకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టిన విద్యార్థులు

**- లీడ్ గ్రంథాలయంలో విభిన్నంగా స్నేహితుల దినోత్సవం**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 3(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలోని లీడ్ గ్రంథాలయంలో స్నేహితుల దినోత్సవం వేడుక విభిన్నంగా నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాలకు ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టి జీవితంలో పుస్తకాల ప్రాధాన్యతను తెలిపారు. ఈ సందర్భంగా లీడ్ పిల్లల గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ పుస్తకాలను మించిన స్నేహితులు లేరని, ఒక మంచి పుస్తకం ఎన్నో జీవితాలను మార్చగలదని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు చిన్ననాటి నుండే పుస్తకాల ప్రాధాన్యతను తెలియజేయాలని అన్నారు. సెల్ ఫోన్ చెరలో చిక్కుకుని విలవిలలాడుతున్న విద్యార్థులను విజ్ఞాన ప్రపంచం వైపు, పుస్తక ప్రపంచం వైపు తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పాలనలో పేదల వైద్యానికి పెద్దపీట.

**-వీరబోయిన సంపత్ యాదవ్.**




బయ్యారం:ఆగస్టు.03.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేసిందనడానికి నూతనంగా రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం త్వరలో ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన సంపత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి యధావిధిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామనడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. కార్పొరేట్ వైద్యా సదుపాయలు పేదలకు అందించాలనే లక్ష్యంతో ఐదు లక్షల వరకు పరిమితితో ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచిందని,రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవారు లబ్ది పొందుతారని అన్నారు.నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా త్వరలో అందుతాయని పేదల వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు..

**- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**
**- కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం**
**- బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది**
**- 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**- 95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమాలు**



ఖమ్మం/ ముదిగొండ:ఆగస్టు 3,నిజం చెపుతాం కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదనిడిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించిన , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌ సింగ్ కార్పొరేషన్ ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. లిసకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు.నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు.లి కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు.లి గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు.రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు,ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు.51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు.అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఎ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించదా?

**- కాంగ్రెస్ నాయకుల ఇళ్ళకు సౌకర్యార్థం సిమెంట్ రోడ్లు, విద్యుత్ స్థంబాలు, దీపాలు**
**- సామాన్యుల సమస్యలు పట్టవా?**
**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్: ఆగస్టు 3 నిజం చెపుతాం ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడా అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రశ్నించారు. అదివారం చిరునోముల గ్రామంలోని 11వ వార్డులో నెలకొన్న సమస్యలను గ్రామస్థులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యంగల మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఖమ్మం రోడ్డుగల ఎస్సాఆర్ ఫంక్షన్ హాల్ నుంచి చిరునోముల 11వ వార్డు రమేష్ హెూటల్ వరకు విద్యుత్ స్థంబాలను, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల సమితి ఆధ్వర్యంలో మండల విద్యుత్ అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లామని అన్నారు. అనేక సార్లు ప్రజావాణి కార్యక్రమంలో ప్రత్యేక అధికారులను కలిసి సమస్యను విన్నవించామని అన్నారు. అయినప్పటికీ నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వందలాంది మంది చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల తదితర గ్రామాల నుండి పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తున్నారన్నారు. కాలినడకన రాత్రి సమయంలో తిరిగి వేళ్లే సమయంలో మహిళలు, వృద్ధులు విద్యుత్ దీపాలు లేక భయాభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో వైన్స్ ఉండడం వల్ల మహిళలు రాత్రిళ్లు ఇటుగా నడిచే వెళ్లాలంటే ఇబ్బందులు, ఆకతాయిల వేధింపులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సౌకర్యార్థం వారి ఇళ్లకు సిమెంట్ రోడ్లు, విద్యుత్ స్థంబాలు, దీపాలు ఏర్పాటు చేస్తున్నారే తప్ప, నిజమైన సమస్య ఉన్నచోట సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. ఇప్పటికైనా మండల విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని సిపిఐ మండల సమితి పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బొమ్మినేని కొండలరావు, తోటపల్లి ఆనందరావు, ఆకెన పవన్, ఏఐవైఎఫ్ మండల నాయకులు గుంపుల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన నయన వైద్యులు





**- జర్నలిస్టులు సంక్షేమం అభివృద్ధి ప్రెస్ క్లబ్ ధ్యేయం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 3 :-కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నయన హాస్పిటల్ లో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగిందని కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డి మోహన్ వెల్లడించారు.. తమ క్లబ్ సభ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ రోజు నయన కంటి హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ రావుల శ్రీరామ్ పర్యవేక్షణలో డాక్టర్ రావుల మెహర్ తేజ్,డాక్టర్ ఆర్. రమ్య, డాక్టర్ కార్తీక్, వారి బృందంతో కలిసి జర్నలిస్టులకు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ శిబిరంలో 100 మంది పైగా జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు వివిధ రకాలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు అవసరమైన కళ్ళజోళ్ళు,శస్త్ర చికిత్సలు సూచించారు..శస్త్ర చికిత్స అవసరమైన వారికి విహెచ్ఎస్ ద్వారా తన ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తామని అలాగే ఎవరూ కూడా కంటి విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ తగు జాగ్రత్త తీసుకుని తమ చూపులు కాపాడుకుంటూ ఇదే విషయం పదిమందికి తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సమ సమాజం కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులకు తమ ఆసుపత్రి నందు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో కూడా వారికి తమ హాస్పిటల్ లో సేవలు అందిస్తామని డాక్టర్ రావుల శ్రీరామ్ మీడియా ద్వారా తెలియజేశారు...డాక్టర్ రమ్య, మెహర్ తేజ్ మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు వారి వారి పనివతుల్లో తమ ఆరోగ్యం పట్టించుకోవడం మర్చిపోతారని కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వారి గురించి వారు కుటుంబ సభ్యుల గురించి కూడా జాగ్రత్తలు వహించాలని తెలిపారు..జర్నలిస్టులకు క్యాంపు నిర్వహించిన డాక్టర్లను కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షుడు ఆర్.రాజేష్,కార్యదర్శి డి.మోహన్ ట్రెజరర్ చైతన్య,షేక్ చిష్టి, ఆకెళ్ళ శ్రీనివాస్, గుండు శ్రీనివాస్,అంజి బాబు,యస్.శివన్నారాయణ రెడ్డి,కొమ్మిరెడ్డి శ్రీధర్, రాందాస్,హసన్, మంగ వెంకటశివ రామకృష్ణ,సతీష్,బన్నీ,సురేష్ తదితరులు క్యాంపు నిర్వహించిన డాక్టర్లను,సిబ్బందిని సత్కరించారు..ఈ కార్యక్రమంలో మేనేజర్ మాతరాజు,సుబ్రమణ్యం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...